క్లుప్తంగా

నూతన అధ్యక్షుడిగా ప్రసన్నకుమార్



బాధ్యతలు చేపడుతున్న ప్రసన్నకుమార్

పావగడ: తాలూకాలోని చారిత్రాత్మక నిడుగల్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ నూతన అధ్యక్షుడిగా కరికెరె కరణం ప్రసన్నకుమార్ ఎంపికయ్యారు. ఆయనతో పాటు కార్యదర్శిగా వదనకల్లు రవిశాస్త్రిని ఎంపిక చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం వారిద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు పదవీ బాధ్యతలు స్వీకరించారు. అందరి సహకారంతో ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు ప్రసన్న కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కరికెరె కరణం సత్యనారాయణరావు, ఆలయ ప్రధాన అర్చకులు హరీశ్ భట్టాచార్యులు, ప్రసన్నమూర్తి, నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి

మడకశిరరూరల్: మండల పరిధిలోని మెళవాయి, గుండుమల, కదిరేపల్లి పంచాయతీల్లో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ఎన్నికల ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు విజయవంతం చేద్దామని ఏడీసీసీ బ్యాంకు ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాయకులతో సమావేశమై ఎన్నికల ప్రచారం విజయవంతంపై చర్చించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పంట పొలాలకు జింకల బెడద



మరవకొత్తపల్లి పొలాల్లో జింకల మంద

చిలమత్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలకు జింకల బెడద ఎక్కువైంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎక్కడా బయళ్లలో గడ్డి దొరక్కపోవడంతో జింకల కన్ను పొలాలపై పడింది. దీంతో పంటలకు నష్టం వాటిల్లుతోంది. వన్యప్రాణులకు నీటి ఎద్దడి, ఆహార కొరత తీవ్రమయ్యే పొలాల్లోకి వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. అటవీ ప్రాంతంలో నీటి నిల్వలు ఏర్పాటు చేయాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

శుభకార్యం



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఈరలక్కప్ప

గుడిబండ: మండల పరిధిలోని మోరబాగల్ గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు మంజునాథ్ కుమార్తె చందన వివాహం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, పార్టీ శ్రేణులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సర్పంచ్ తిప్పేస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న మాట ఇస్తే చేస్తారు



వైఎస్సార్‌సీపీ చేయూత పథకం ద్వారా వచ్చిన ఆర్థికసాయంతో మహిళలు జీవనోపాధిని మెరుగుపరుచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో మళ్లీ నవరత్నాలను కొనసాగిస్తామని చెప్పారు. చేయూత డబ్బు మొత్తాన్ని రూ.75 వేల నుంచి 1.50 లక్షలకు పెంచుతామని ప్రకటించడం హర్షణీయం. జగనన్న ఏదైనా చెబితే చేస్తారన్న నమ్మకం మాకుంది.

– మల్లక్క , కరిదసనపల్లి గొల్లహట్టి, అగళి మండలం

మళ్లీ జగనన్నే సీఎం కావాలి



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మహిళా లోకం రుణపడి ఉంది. ఎందుకంటే అన్ని పథకాలను మహిళలకు భాగస్వామ్యం చేసిన ఘనత జగనన్నదే. వైఎస్సార్ చేయూత కింద 45 సంవత్సరాల పైబడిన వారికి ఏడాదికి రూ.18,750 ఇవ్వడంతో పాటు వైఎస్సార్ సున్నా వడ్డీ తదితర పథకాలతో మాకు ఎంతో మేలు చేశారు. మళ్లీ వాటన్నింటినీ పొడిగిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం సంతోషంగా ఉంది.

– హనుమక్క ,ఆలదపల్లి, అమరాపురం మండలం

జగనన్నకే మా మద్దతు



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి మహిళలకు పెద్ద పీట వేశారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45 ఏళ్ల పైబడి 60 ఏళ్లలోపు వయస్సు కలిగిన మహిళలకు వైఎస్సార్ చేయూత ద్వారా ప్రస్తుతం ఏటా రూ.18,750 అందిస్తున్నారు. అయితే ఆ మొత్తాన్ని రూ.37,500 అందిస్తామని ప్రకటించడం హర్షణీయం. గతంలో నాలుగేళ్లకు రూ.75 వేలు అందించే వారు. ప్రస్తుతం దానిని రూ.1.5 లక్షలకు పెంచి మహిళల పక్షపాతిగా మరోసారి రుజువు చేసుకున్నారు. జగనన్నకే మా మద్దతు. – యశోదమ్మ, టీడీ పల్లి గ్రామం, రొళ్ల మండలం

అన్ని వర్గాలకూ ప్రాధాన్యం

- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై ప్రజల హర్షం
- జగనన్న మాట ఇస్తే చేస్తాడని కొనియాడుతున్న వైనం

వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏదైనా మాట ఇస్తే కచ్చితంగా చేసి చూపుతారని, తాజాగా ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాలకూ న్యాయం చేసేలా ఉందంటున్నారు. విద్య, వైద్యం, పేదల సంక్షేమం, కర్షకులు, కార్మికులు, మహిళలు ఇలా అందరికీ భరోసా ఇచ్చేలా హామీలు ఇచ్చారని కొనియాడుతున్నారు. – సాక్షిబృందం



అమ్మఒడి సాయం పెంపు హర్షణీయం



అమ్మఒడి మొత్తాన్ని రూ.15 వేల నుంచి 17 వేలకు పెంచుతామని వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం హర్షణీయం. పేదల విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి తల్లిదండ్రులకు భారం పడకుండా తీసుకుంటున్న నిర్ణయాలు బాగున్నాయి. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా విద్యార్థుల చదువును అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారు. అమ్మఒడి పెంపుతో మా బిడ్డల చదువుకు అప్పుల భారం తగ్గింది.

– మంజుల ,ఆర్ అనంతపురం, మడకశిర మండలం

చంద్రబాబును ఎవరూ నమ్మరు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి. ఆయన ఎప్పుడూ రైతులు, మహిళల కోసం పాటుపడుతున్నాడు. ఎంతకష్టం ఉన్నా రైతు భరోసా కింద రూ.12,500 పెంచి రూ.16 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట తప్పని వాడు జగనన్న, గత ఐదేళ్లుగా రైతు భరోసా ఇస్తూనే ఉన్నాడు. బాబు పచ్చి మోసగాడు. ఇచ్చిన మాట మీద నిలవడు. అయన్ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు.

– వీరలింగప్ప, రైతు, వీ.అగ్రహారం, అమరాపురం మండలం

జగన్‌పైన నమ్మకం ఉంది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతులకు మరింత లబ్ధిచేకూర్చేలా ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు. పెట్టుబడి సాయాన్ని రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపుచేస్తామని భరోసా కల్పించారు. పెట్టుబడి సాయం సన్న, చిన్న కారు రైతులు పంటల సాగుకు ఎంతో ఉపయోగకరం. ఇచ్చిన హామీలను మళ్లీ జగన్ అమలు చేస్తారన్న నమ్మకం మాకుంది.

– వెంకటేష్, రైతు, ఆర్ అనంతపురం, మడకశిర మండలం

మాలాంటి వారికి ఎంతో మేలు



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో వృద్ధులకు రూ.500 రెండు విడతల్లో పింఛన్ పెంచుతామని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారు. ఆ నిర్ణయం నాలాంటి వృద్ధుల పాలిట వరమే. ఆయన మాట ఇచ్చాడంతే కచ్చితంగా చేస్తాడన్న నమ్మకం మాకుంది. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమం మాత్రం ఎప్పుడూ ఆగలేదు. అవ్వతాతలను కుటుంబంలో బాగా చూసుకుంటున్నారు.

– నింగన్న, వృద్ధుడు, అమరాపురం

వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ

పావగడ: వేసవి తాపంతో వ్యాపారాలు చేయలేక అల్లాడిపోతున్న స్థానిక వీధి వ్యాపారులకు రామకృష్ణ సేవాశ్రమాధిపతి జపానందస్వామి గొడుగులను అందించారు. పట్టణంలోని శని మహాత్మసర్కిల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 15 మంది వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు.

నేటి నుంచి ఎన్నికల ప్రచారం

మడకశిర: పట్టణంలో సోమవారం నుంచి వార్డుల వారీగా అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ తరుపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 1, 8వ వార్డులు, మంగళవారం 9, 12వ వార్డులు, బుధవారం 13, 14వ వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తామన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

రొళ్ల: మండల పరిధిలోని పిల్లిగుండ్ల చెక్‌పోస్టు గుండా గొట్టుగుర్కి, గొల్లహట్టికి చెందిన నరసింహప్ప అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం ప్యాకెట్లను తరలిస్తుండగా ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. అతని వద్ద ఉన్న 12 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదర్శన



అలంకరణ శ్రీదేవి,భూదేవి సమేత రంగనాథస్వామి

హిందూపురం: పట్టణంలోని గుడ్డం రంగనాథస్వామి ఆలయ గిరి ప్రదర్శన ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఉదయం రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి ఉత్సవ మూర్తులను పూలరథంలో కొలువుదీర్చి గిరి ప్రదర్శన చేశారు.

వలస పక్షి ఏం అభివృద్ధి చేస్తారు?



కె.గొల్లహట్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



కె.శివరం పంచాయతీలో ఈరలక్కప్పకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

- ఎంఎస్ రాజుపై 54 కేసులున్నాయి.. కోర్టుల చుట్టూ తిరగడానికే టైం సరిపోతుంది
- స్థానికుడైన తనకు పట్టం కడితే మడకశిరను అభివృద్ధి చేసిచూపిస్తా..
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

అమరాపురం: 'ఎప్పుడూ లేనిది వలస పక్షి వచ్చి ఎన్నికల్లో ఓటు వేయమని అడుగుతున్నారు. పొరపాటున వలస పక్షికి ఓటు వేస్తే మడకశిర అభివృద్ధి పడకేయడం ఖాయం' అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పేర్కొన్నారు. తాను స్థానికంగా ఇక్కడే ఉంటానని, తనకు ఓటు వేసి గెలిపిస్తే మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. ఆదివారం మండలంలోని సున్నకల్లహట్టి, కె.గొల్లహట్టి, కె.శివరం, పి.శివరం, మధ్య శివరం, కరేకల్లహట్టి, ఎస్.రంగాపురం, పేలుబండ, మద్దనకుంట, పుల్లీకుంట గ్రామాల్లో మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి .. సర్పంచ్ మంజుల, గోవిందరాయప్ప, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా స్వాగతించారు. గ్రామ గ్రామానా మహిళలు హారతులిచ్చి నిండు మనసుతో ఆశీర్వదించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఈరలక్కప్ప అభ్యర్థించారు.

అభివృద్ధి చేసి చూపుతా...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మాట్లాడుతూ తాను మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలంలోని ఫళారం గ్రామంలో నివాసం ఉంటున్నానని చెప్పారు. అయితే టీడీపీ అభ్యర్థి ఎం.ఎస్.రాజు శింగనమల తాలుకాలో ఉంటారని, ఆయన అక్కడి నుంచి రావాలంటే 200 కిలోమీటర్ల దూరం అవుతుందన్నారు. ఆయనపై 54 కేసులు కూడా ఉన్నాయని, కోర్టు చుట్టూ తిరగడానికే సమయం సరిపోతుందన్నారు. ఇక.. మడకశిర ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఇక్కడే స్థానికంగా మీ మధ్యలో ఉండే వ్యక్తినైన తనను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించారని, రాబోవు కాలంలో మరింత మంచి చేస్తారన్నారు. మడకశిర నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను కళ్లారా చూస్తున్నానని, తాను గెలిస్తే హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను అన్ని చెరువులకు తరలించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. కూలీ పనులు చేసుకుని జీవనం చేసే తనకు జగనన్న ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారన్నారు. తనతో పాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మడకశిర ఎన్నికల పరిశీలకులు పోకల అశోక్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న మీ కుటుంబానికి మేలు చేశాడా? లేదా? అని మాత్రమే చూడాలని, మేలు చేసి ఉంటేనే ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్ ఆశీర్వదించండన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వాగేష్, రవిశేఖర్ రెడ్డి, రంగేగౌడ, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు గగన, నేత్రావతి, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్.ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీ హనుమంతరాయ, సర్పంచ్ గోవిందరాయప్ప, మంజుల,రొళ్ల మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు చిత్తప్పయాదవ్, పిఆర్.మూర్తి, ప్రసాద్, తిప్పేస్వామి, విశ్వనాథ్, అమరీష్‌బాబు, కాంతరాజు, దానేగౌడ, వెంకటరమణప్ప, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్

- వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్



అశోక్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులకు హారతులిచ్చి ఆహ్వానిస్తున్న మహిళలు

మడకశిర: వైఎస్ జగన్ పేదల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్ అన్నారు. రాజకీయంగా పేదలను కూడా ప్రోత్సహించడానికే మడకశిర టికెట్‌ను ఉపాధి కూలీ ఈరలక్కప్పకు ఇచ్చారన్నారు. మడకశిరలో ఈరలక్కప్ప విజయం... చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని చెప్పారు. ఆదివారం ఆయన పట్టణంలోని 2వ వార్డు మల్లినాయకనపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎన్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలకు గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్నారు. పోకల అశోక్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్ జగన్ పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని వైఎస్ జగన్ నెరవేర్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మ్యానిఫెస్టోను కూడా పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు అండగా నిలబడతారని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఎన్నికల్లో గెలవడానికి ఇష్టమొచ్చిన హామీలను ఇస్తున్నారని విమర్శించారు. ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, మండల కన్వీనర్ రామిరెడ్డి, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ హనుమంతరెడ్డి, కౌన్సిలర్ సుధాకర్‌నాయక్, అన్సర్, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహారెడ్డి, జయరాజ్, స్థానిక నాయకులు నాగభూషణ్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పండి



ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ వర్గీయులు

మడకశిరరూరల్: అమలు కాని హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి రావాలని జత కట్టిన టీడీపీ అండ్ కోకు ఓటు ద్వారా బుద్ధి చెప్పండి... సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీని గెలిపించి మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను చేసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. ఏఆర్ రొప్పం గ్రామంలో సర్పంచ్ గీత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఈరలక్కప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎన్ రవిశేఖర్‌రెడ్డి, తాలుకా అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు సమక్షంలో 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. రుద్రస్వామి, అంజప్ప, రవి, గురుసత్యప్ప, లక్ష్మీనరసింహ, మారుతీ, చిన్న గంగప్ప, రామకృష్ణప్ప, చంద్రప్ప, రామాంజప్ప, మౌలసాబ్, నాగప్ప, సుబ్బు తదితరులకు కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గీత అంజనమూర్తి, తిప్పేస్వామి, గోవిందప్ప మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



హిందూపురం: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక



హిందూపురం: వైఎస్సార్‌సీపీలో చేరుతున్న వారికి కండువాలు వేస్తున్న వేణురెడ్డి

హిందూపురం: సీఎం జగన్ పాలనలోనే అన్నివర్గాల మంచి జరిగిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్.దీపిక అన్నారు. ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, నాయకులు సుభాష్ గాంధీ, కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో జకావుల్ల, నయాజ్, అయూబ్, షమీమా, భాను,ముబీనా నయాజ్, దిల్షాద్ తదితర 50 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ దీపిక, నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మరోవైపు 28వవార్డు కౌన్సిలర్ మల్లికార్జున ఆధ్వర్యంలో పలువురు బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. బీజేపీ కన్వీనర్ గీతా, మోడల్ కాలనీ 11వార్డులో టీడీపీ నాయకుడు శ్రీరాములు, బాబా, జబ్బార్, కలీమ్, జబీ, అతావుల్లా, బషీర్, రఫీక్‌లతో పాటు 20 మందికి గుడ్డంపల్లి వేణురెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శివ, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ క్లస్టర్ కన్వీనర్ చంద్రశేఖర్, ఆటో బాబు, రఘురాం, శివన్న పాల్గొన్నారు.

గుడిబండ: మండల పరిధిలోని జీఎస్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవిందప్ప ఆదివారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ అయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తిమ్మళాపురం రాయుడు తదితరులు పాల్గొన్నారు.



మడకశిర: పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

మడకశిర: పట్టణ పరిధిలోని ఆదివారం పలువురు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. 17వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. మల్లినాయకనపల్లికి చెందిన లక్ష్మీనారాయణరెడ్డితో పాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు.



గుడిబండ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవిందప్పను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీబీ శివకుమార్

ఘనంగా ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక జన్మదినం



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపికకు కేక్ తినిపిస్తున్న వేణురెడ్డి

హిందూపురం: ప్రజల ఆశీర్వదం ఎల్లవేళలా తనపై ఉండాలని కోరుకుంటున్నానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్.దీపిక అన్నారు. హిందూపురం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం దీపిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలతో పాటు వందలాది మంది అభిమానుల మధ్య ఆమె కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పుట్టినరోజు సందర్భంగా సేవా మందిరంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. స్వయంగా దీపికనే వృద్ధులకు భోజనాలు వడ్డించారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ శ్రేణులు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, అన్సర్ అహ్మద్, అమరనాథ్‌రెడ్డి, బాబేనాయక్, షాకీర్, నాగభూషణరెడ్డి, శంకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నవీన్, నయిముల్లా తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రొద్దం: మండల పరిధిలోని పెద్దగువ్వపల్లి గ్రామానికి చెందిన రామాంజినరెడ్డి కుమారుడు అంజినరెడ్డి (45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల మేరకు... శనివారం సాయంత్రం గ్రామంలో ద్విచక్ర వాహనంలో వెళ్తా అదుపు తప్పి కిందపడడంతో గాయాలైనట్లు వివరించారు. అనంతపురంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఆదివారం పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలియజేశారు. బాధిత కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు మారుతీరెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ భర్త అంజినరెడ్డి తదితరులు పరామర్శించారు.